www.PapaCambridge.com

UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

**TELUGU** **9690/04**

Paper 4 Texts **October/November 2012**

**2 hours 30 minutes**

Additional Materials: Answer Booklet/Paper

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer any **three** questions, each on a different text. You must choose **one** from Section 1, **one** from Section 2 and **one other**.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You may **not** take set texts into the examination.
You should write between 500 and 600 words for each answer.
You are advised to divide your time equally between your answers.

At the end of the examination, fasten all your work securely together.
The number of marks is given in brackets [ ] at the end of each question or part question.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకు సమాధాన పత్రం అందించబడితే దాని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.

నిర్దేశించిన స్థలాలలో మీ సమాధాన పత్రాలన్నిటి మీద మీ పేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.

ముదురు నీలం లేదా నలుపు రంగు సిరా కలాలనే వాడండి.

స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.

**మొదటి విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండవ విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండు విభాగాల నుండి** మరొక ప్రశ్నను వేర్వేరు పాఠ్యాలకు చెందిన వాటిని ఎన్నుకొని, మొత్తం **మూడు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

విడిగా అందించిన సమాధాన పత్రంలో మీ సమాధానాలను **తెలుగు**లో రాయండి.

పదకోశాలకు అనుమతి లేదు.

పాఠ్యగ్రంథాలను పరీక్ష గది లోకి తీసుకురా కూడదు.

మీరు రాసే ప్రతి సమాధానం 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.

ఇచ్చిన కాల వ్యవధిని అన్ని ప్రశ్నలకు సమంగా విభజించుకొని సమాధానాలు రాయండి.

పరీక్ష రాయటం పూర్తి అయిన తర్వాత మీ సమాధాన పత్రాలను అన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నాంశానికి చివర [ ] కుండలీకరణం గుర్తుల్లో గుణాలు సూచించబడ్డాయి.

This document consists of **5** printed pages and **3** blank pages.


© UCLES 2012

www.PapaCambridge.com

## విభాగం 1

**1** **ధూర్జటి,** జీవుని వేదన – శ్రీకాళహస్తీశ్వర శతకము

శా. ఊలం బువ్వఁగఁ జేతు లాడవు; కుమారా! రమ్ము రమ్మంచు నేఁ
జాలం జంపఁగ; నేత్రముల్ దివియఁగా శక్తుండ నేఁ గాను; నా
శీలం బేమని చెప్పనున్న దిఁక? నీ చిత్తంబు నా భాగ్య మో
శ్రీలక్ష్మీపతి సేవితాంఘ్రి యుగళా! శ్రీకాళహస్తీశ్వరా!

శా. నీ రూపంబు దలంపఁగాఁ దుది మొదల్ నేఁ గాన; నీవై ననున్
రారా రమ్మని యంచుఁ జెప్పవు; వృథారంభంబు లింకేటికిన్?
నీరన్ ముంపుము పాల ముంపు మిఁక నిన్నే నమ్మినాఁడం జుమీ!
శ్రీరామార్పిత పాదపద్మ యుగళా! శ్రీకాళహస్తీశ్వరా!

శా. నీ పంచం బడి యుండఁగాఁ గలిగినన్ భిక్షాన్నమే చాలు; ని
క్షేపం బబ్బిన రాజ కీటముల నే సేవింపఁగా నోప; నా
శాపాశంబులఁ జుట్టి త్రిప్పకుము సంసారార్థమై; బంటుగాఁ
జేపట్టం దయ గల్గెనేని మదిలో – శ్రీకాళహస్తీశ్వరా!

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యంలో కవి తనను రక్షించమని శ్రీకాళహస్తీశ్వరుని మొరపెట్టుకున్న విధానాన్ని వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన పాఠ్యభాగం ఆధారంగా ధూర్జటి ప్రదర్శించిన ఆత్మసమర్పణ భావాన్ని వర్ణించండి. [25]

www.PapaCambridge.com

**2** **పెద్దన,** మనుచరిత్రము, ప్రథమాశ్వాసము

తే.
వండ నలయదు వేవురు వచ్చిరేని
నన్నపూర్ణకు నుద్దియౌ నతని గృహిణి
యతిథు లేతేర నడికి రేయైనఁ బెట్టు
వలయు భోజ్యంబు లింట నవ్వారి గాఁగ.

సీ.
తీర్థసంవాసు లేతెంచినా రని విన్న
    నెదురుగా నేఁగు దవ్వెంత యైన
నేఁగి తత్పదముల కెఱఁగి యింటికిఁ దెచ్చుఁ
    దెచ్చి సద్భక్తి నాతిథ్య మిచ్చు
నిచ్చి యిష్టాన్న సంతృప్తులఁగాఁ జేయుఁ
    జేసి కూర్చున్నచోఁ జేరవచ్చు
వచ్చి యిద్ధరఁ గల్గు వనధి పర్వత సరి
    త్తీర్థ మాహాత్మ్యముల్ దెలియ నడుగు
గీ. నడిగి యోజన పరిమాణ మరయు నరసి
  పోవలయుఁ జూడ ననుచు నూర్పులు నిగుడ్చు
  ననుదినము తీర్థ సందర్శ నాభిలాష
  మాత్మ నుప్పొంగ నత్తరుణాగ్నిహోత్రి.

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యం ఆధారంగా ప్రవరుడు, అతని భార్య అతిథుల యెడల చూపించే ఆదరం ఎటువంటిదో వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన పాఠ్యభాగం ఆధారంగా పెద్దన కవితా గుణాలను వివరించండి. [25]

www.PapaCambridge.com

3 **రాయప్రోలు సుబ్బారావు,** ప్రబోధం

అమరావతీ పట్టణమున బౌద్ధులు విశ్వ
విద్యాలయములు స్థాపించునాడు
ఓరుగల్లున రాజవీర లాంఛనముగ
బలు శస్త్రశాలలు నిలుపునాడు
విద్యానగర రాజవీథుల గవితకు
పెండ్లి పందిళ్ళు కప్పించునాడు
పొట్నూరికి సమీపమున నాంధ్ర సామ్రాజ్య
దిగ్జయస్తంభ మెత్తించునాడు
ఆంధ్ర సంతతికే మహితాభిమాన
దివ్యదీక్షా సుఖస్ఫూర్తి తీవరించె
నా మహావేశ మర్థించి యాంధ్రులార
చల్లు డాంధ్రలోకమున నక్షతలు నేడు.

తన గీతి యఖిల జాతిని పాటకులనుగా
దిద్ది వర్ధిల్లిన తెనుగు వాణి
తన పోటులు విరోధి తండంబులకు సహిం
పనివిగా మెరిసిన తెనుగు కత్తి
తన యందములు ప్రాంత జనుల కభిరుచి వా
సన నేర్ప నలరిన తెనుగు రేఖ
తన వేణికలు వసుంధరను సస్యశ్యామ
లను జేయ జెలగిన తెనుగు భూమి
అస్మదార్ద్ర మనోవీథి నావహింప
జ్ఞప్తి కెలయించు చున్నాడ; చావలేదు
చావలేదు ఆంధ్రుల మహోజ్జ్వల చరిత్ర
హృదయములు చీల్చి చదువుడో సదయులార!

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యం ఆధారంగా ఆంధ్రుల మహోజ్జ్వల చరిత్రను కవి ఎట్లా వర్ణిస్తున్నాడో తెలపండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన *ప్రబోధము* పాఠ్యభాగం ఆధారంగా కవి తన జాతిని ఎట్లా ప్రబోధిస్తున్నాడో వివరించండి. [25]

www.PapaCambridge.com

## విభాగం 2

**4** **పాలగుమ్మి పద్మరాజు,** మానవులంతా ఒకటే(నా?)

**(అ)** ప్రశ్న: ఈ కథకు 'మానవులంతా ఒకటే(నా?)' అనే శీర్షిక ఔచిత్యాన్ని గురించి చర్చించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: 'మానవులంతా ఒకటే(నా?)' కథ ఇతివృత్తాన్ని తెలిపి ఈ కథ ద్వారా రచయిత సమాజానికి చెప్పదలచుకున్న అంశాన్ని వివరించండి. [25]

**5** **కొడవటిగంటి కుటుంబరావు,** చదువు

**(అ)** ప్రశ్న: చదువు నవలలో చిత్రించబడిన సుందరం తల్లి పాత్రను పరిచయం చేయండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: చదువు నవలలో చిత్రించబడిన వీధిబడి వాతావరణాన్ని పరిచయం చేయండి. [25]

**6** **ఇందిరా పార్థసారథి,** కథ చెప్పిన నిజం

**(అ)** ప్రశ్న: ఈ నాటకంలో 'కథ చెప్పిన నిజం' ఏమిటో వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: *కథ చెప్పిన నిజం* నాటకంలో పురుషోత్తం, జోగప్ప పాత్రల ప్రాధాన్యాన్ని వివరించండి. [25]

**BLANK PAGE**

www.PapaCambridge.com

**BLANK PAGE**

www.PapaCambridge.com

**BLANK PAGE**

www.PapaCambridge.com

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of